క్లుప్తంగా

రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

చేవెళ్ల: యువత క్రీడలపై ఆసక్తిని పెంచుకునేందుకు టోర్నమెంట్‌లు ఉపయోగపడుతాయని చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తండ్రి పైండ్ల గోపాల్‌రెడ్డి జ్ఞాపకార్థం చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో జనవరి 2నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన యువ క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.60వేలు, రెండో బహుమతిగా రూ.30వేలు అందజేస్తామన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఎంట్రీ ఫీజు రూ.2500 ఉంటుందని చెప్పారు. అసక్తిగల జట్లు తమ పేర్లు నిర్వాహకుల వద్ద నమోదు చేయించుకోవాలని కోరారు. నియోజకవర్గంలోని క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉంటుందని చెప్పారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

షాబాద్ సీఐ గురువయ్యగౌడ్



షాబాద్: శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ఆనందోత్సాహాలతో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని షాబాద్ సీఐ గురువయ్యగౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బహిరంగంగా నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకలతో పాటు కార్యక్రమాలు, సభలు, సమావేశాలు.. ఇలా అవసరమైన వాటికి పోలీసుల అనుమతులు తప్పనిసరి అన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ ఉన్నందున మద్యం తాగేవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు.

ఫస్ట్ సిగ్నీచరీకి వార్డు సభ్యుడి ఎంపిక

ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి



మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామ పంచాయతీ ఫస్ట్ సిగ్నీచరీకి వార్డు సభ్యురాలిని ఎంపిక చేసినట్లు మొయినాబాద్ ఎంపీఓ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. శనివారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ గ్రామ పంచాయతీలో సర్పంచ్ మరణించడంతో ఆయనకు బదులుగా ఇన్‌చార్జి సర్పంచ్‌గా ఉన్న ఉపసర్పంచ్ సురేందర్‌గౌడ్ కొనసాగారు. మూడు నెలల క్రితం అవిశ్వాస తీర్మాణం ఉండడంతో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదాపడింది. దీంతో పంచాయతీలో ఫస్ట్ సిగ్నిచరీ లేకపోవడంతో ఈ నెల 28న పంచాయతీ కార్యదర్శి స్వప్న వార్డు సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. 8వ వార్డు సభ్యురాలు బంటు లక్ష్మమ్మ నియమితులయ్యారు. ఈ ఎంపికను జిల్లా కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఎంపీఓ చెప్పారు.

మాలధారణ స్వాములకు ముస్లింల అన్నదానం

షాబాద్: అయ్యప్ప స్వాములకు ముస్లింలు అన్నదానం చేశారు. శనివారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల నాయకుడు మహమ్మద్ బురాన్ అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నదానం చేసి మతసామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలోగురుస్వాములు గోపాల్‌రెడ్డి, రాజుగౌడ్, దేవేందర్‌రెడ్డి, సత్యం, మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ ఆర్.శేఖర్, సతీశ్‌చారి, అశోక్‌గౌడ్, సత్యంయాదవ్, శేఖర్ తదితరులున్నారు.

గ్రామ స్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలి

పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలాచారి

కొందుర్గు: గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూపాలాచారి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి వివరించాలని సూచించారు. పార్టీ పటిష్టతకోసం బూత్ స్థాయి కమిటీలతోపాటు గ్రామ కమిటీలను ఏర్పాటుచేయాలన్నారు. అనంతరం కన్వీనర్లను నియామించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు శివారెడ్డి, చంద్రశేఖర్, సత్యనారాయణ, అంజయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి

చేవెళ్ల: విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంచుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు సేవక్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సేవక్‌కుమార్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల ఆశయ సాధనకు విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.

మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయించునన్నట్లు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చెప్పారు. శనివారం మున్సిపాలిటీ పాలకవర్గం సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం చైర్‌పర్సన్ విజయలక్ష్మి మాట్లాడుతూ మున్సిపాటీ మడిగెల అద్దె పెంచేందుకు కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు. సభ్యుల తీర్మాణంతో త్వరలోనే మడిగెల అద్దెను పెంచుతామన్నారు. ప్రజలు పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్



చేవెళ్ల: పోలీసుల అదుపులో యువజన కాంగ్రెస్ నాయకులు

చేవెళ్ల: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రగతిభవన్ ముట్టడిని పోలీసులు అడ్డుకున్నారు. యువజన కాంగ్రెస్ నాయకులను చేవెళ్ల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించాలరు. అనంతరం వారిని సొంత పూచికత్తుపై వదిలేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనా రెడ్డి ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగుల నోటిఫికేషన్‌లో తప్పులను సవరించాలనే డిమాండ్‌తో ప్రగతిభవన్ ముట్టడికి పిలుపునివ్వడంతో అందుకు సిద్ధమైన పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారన్నారు. అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నోటిఫికేషన్‌లో తప్పులను సవరించాలని, 9 ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. పోలీస్‌లు అరెస్ట్ చేసిన వారిలో యువజన కాంగ్రెస్ చేవెళ్ల అసెంబ్లీ కార్యదర్శి సుకాంత్, అభి, రవి, తదితరులు ఉన్నారు.

పోలీసు నియామకాల్లో అవకతవకలు

షాద్‌నగర్‌రూరల్: ఛలో ప్రగతి భవన్ ముట్టడి నేపథ్యంలో పోలీసులు యువజన కాంగ్రెస్ నాయకులను శనివారం ముందస్తుగా అరెస్టు చేశారు. తెల్లవారుజామునే అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అనంతరం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కాట సుధీర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ నియామకాలలో అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపించారు. పోలీసు ఉద్యోగాల భర్తీలో 70వేల మంది అభ్యర్థులకు నష్టం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో శాతియుతంగా నిరసన తెలిపేందుకు బయలుదేరుతున్న యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. పోలీస్ నియామకాలలో ప్రభుత్వం తప్పులు బయట పడతాయనే ముందస్తు అరెస్టులు చేయించిందని అన్నారు. హై కోర్టు తీర్పును అమలుచేసి వెంటనే ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు మహేశ్‌గౌడ్, శివగౌడ్, శ్రీకాంత్, సాబేర్, సమీ, శివ తదితరులున్నారు.

అరెస్టు అప్రజాస్వామికం

షాద్‌నగర్‌టౌన్: పోలీసు ఉద్యోగాల నియామకాల్లో అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపడుతుంటే పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని యువజన కాంగ్రెస్ షాద్‌నగర్ నేత మధు అన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు

కేశంపేట: ప్రగతిభవన్ ముట్టడి దృష్ట్యా యువజన కాంగ్రెస్ మండల నాయకులను శనివారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. పోలీస్ నియామకల్లో అవకతవకలను నిరసిస్తూ ప్రగతిభవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, పోమాల్‌పల్లి ఉప సర్పంచ్ రమేశ్, పిప్పళ్ల శ్రీనాథ్, రాజేందర్‌రెడ్డి, భాస్కర్, ఆనంద్‌లను పోలీసులు అరెస్టు చేసి సొంతపూచీకత్తుపైన విడుదల చేశారు.

ఉద్యమంతోనే వర్గీకరణ సాధ్యం

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నరసింహా



నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న నరసింహా

కొత్తూరు: ఉద్యమాలతోనే వర్గీకరణ సాధ్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పెంటనోళ్ల నర్సింహ అన్నారు. శనివారం మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో నిర్వహించిన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నర్సింహ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమం చేపడతామన్నారు. జనవరి 6న బెంగళూరులో నిర్వహించే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. వర్గీకరణ చేయకపోవడంతో మాదిగ ఉపకులాలకు అన్ని రంగాల్లో అన్యాయం జరుగుతోందన్నారు. గత ఎన్నికల సమయంలో వర్గీకరణకు మద్దతు ఇవ్వడంతో పాటు పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడతామని ఇచ్చిన హామీను బీజేపీ ప్రభుత్వం విస్మరించిందన్నారు. వర్గీకరణ సాధించే వరకు యువత, అనుబంధ సంఘాల నాయకులు ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, రమేశ్, రాజు, టోని తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేద్దాం

నందిగామ: జనవరి 6న బెంగళూరులో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాయి విజ్ఞప్తి చేశారు. నందిగామలో శనివారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు దేశాన్ని పాలించిన అన్ని పార్టీలు, ప్రభుత్వాలు మోసం చేశాయని ఆరోపించారు. వచ్చే పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. జనవరి 4న మహబూబ్‌నగర్‌లోని పాలమూరు వర్సిటీలో నిర్వహించనున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ మహాసభ, 6న బెంగళూరులో నిర్వహించనున్న జాతీయ మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతీ కార్యకర్త తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, రవి కుమార్, శ్రీను, నర్సింహ, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సంఘీగూడ గ్రామ కమిటీ ఎన్నిక..

ఎమ్మార్పీఎస్ సంఘీగూడ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా రాజు, అధికార ప్రతినిధిగా శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా శివానంద్, సహాయ కార్యదర్శిగా రాంచంద్రయ్య, కోశాధికారిగా అనిల్‌ను ఎన్నుకున్నారు.

రథశాలను కూల్చొద్దని వినతి

షాద్‌నగర్: పాత జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఫరూఖ్‌నగర్ వేంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన పురాతన రథశాలను కూల్చొద్దని బీజేపీ, హిందూవాహిని, భజరంగ్‌దళ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం నాయకులు రోడ్డు విస్తరణ పనులను, రథశాలను పరిశీలించారు. అనంతరం పలువురు నేతలు మాట్లాడుతూ.. ఫరూఖ్‌నగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయానికి 400ఏళ్ల చరిత్ర ఉందని అన్నారు. ఈ ఆలయానికి సంబంధించిన రథశాలను కూల్చివేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రథశాలను కూల్చివేయడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఎలాంటి భద్రత ప్రమాణాలు పాటించకుండా అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో హిందూ ఆలయాలను ధ్వంసం చేస్తే పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. రథశాల కూల్చివేత నిర్ణయాన్ని అధికారులు, కాంట్రాక్టర్లు, పాలకవర్గం నేతలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ డీఈ అర్జున్‌కు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, మోహన్‌సింగ్, వెంకటేశ్, నర్సింహ, నగేష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

షాద్‌నగర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని స్త్రీ, శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, జెడ్పీటీసీ సభ్యురాలు తాండ్రవిశాలరెడ్డి అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ శివారులోని వేదపాఠశాలలోని శివాలయంలో తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పాఠశాల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో యువతే కీలకం



నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేస్తున్న రాజు

ఏఐఏవైఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు

షాద్‌నగర్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆలిండియా అంబేడ్కర్ యువజన సంఘం(ఏఐఏవైఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజు అన్నారు. శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో యువజన సంఘం నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజు మాట్లాడుతూ.. యువత సన్మార్గంలో నడుచుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. సమాజ నిర్మాణంలో యువత పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా రమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజేశ్, ఉపాధ్యక్షులుగా రాజు, అభిలాశ్, కోశాధికారిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సాయికుమార్, ప్రచార కార్యదర్శి జగదీశ్, మీడియా కార్యదర్శిగా సాయితేజ, సహాయ కార్యదర్శిగా శివకుమార్‌ను ఎన్నుకున్నారు.

నకిలీ విత్తనాలతో రైతుల దగా

- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం
- ఇష్టానుసారంగా మాట్లాడుతున్న కంపెనీ ప్రతినిధులు



పోతుగల్ తండాలో తాలుపోయిన వరిపంట

షాబాద్: ఆరుగాలం శ్రమించిన అన్నదాతకు కన్నీరే మిగిలింది. మూడు నెలలు కష్టపడి వరి పంట సాగు చేస్తే గింజలు పట్టకుండా పంటంతా తాలు పోయింది. ఈ ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని పోతుగల్ తండాకు చెందిన రైతు కిషన్‌నాయక్‌కు ఎకరా పొలం ఉంది. ఈ పొలంలో నాగర్‌గూడలోని జేకే ఫర్టిలైజర్స్ సీడ్స్‌లో 2022 జూలైలో గంగోత్రి కంపెనీకి చెందిన వరి విత్తనాలు కొనుగోలు చేశాడు. పంట చేతికి వచ్చాక చూస్తే పంటంతా తాలుపోయింది. దీంతో ఆందోళన చెందిన రైతు మండల వ్యవసాయాధికారులకు సమాచారం ఇచ్చారు. అధికారులు పంట పరిశీలించిన డీలర్ శ్రీనివాస్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ వాళ్లతో మాట్లాడి రైతుకు న్యాయం చేయాలని సూచించారు. కంపెనీవారిని ఫోన్‌లో సంప్రదించగా మేము మంచి విత్తనాలు పంపిణీ చేశామని రైతులే ఆలస్యంగా వరి నాటు వేశారని మాకు సంబంధం లేదన్నారు. దీంతో కంపెనీ ప్రధినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతు కిషన్‌నాయక్ డిమాండ్ చేస్తున్నారు.

టీఎల్ఎంతో గుణాత్మక విద్య



బోధనోపకరాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

ఎంపీడీఓ వెంకయ్యగౌడ్

శంకర్‌పల్లి: టీఎల్ఎం మేళాతో గుణాత్మక విద్య అందుతుందని ఎంపీడీఓ వెంకటయ్యగౌడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మణి గార్డెన్‌లో నిర్వహించిన టీఎల్ఎం మేళా కార్యక్రమానికి హాజరై ఆయన మేళాలో ప్రదర్శించిన బోధనోపకరణాలను పరిశీలించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన పాఠశాలకు చెందిన 21మంది ఉపాధ్యాయులకు అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. విద్యార్థులకు కృత్యాధార బోధన చేస్తే సులువుగా గుర్తుంచుకుంటారని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అక్బర్, శంకర్‌పల్లి పీఏసీఎస్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘం నాయకులు తాహేర్‌అలీ, ఆశీర్వాదం, రాజశేఖర్, శ్రీరాములు, దేవేందర్‌రెడ్డి, సుదర్శన్, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ, ఉదయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మొయినాబాద్‌రూరల్: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న మన అందరం బాగుండాలి, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సౌత్ సెంట్రల్ రైల్వే సభ్యురాలు ఉమారాణి, రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల అన్నారు. శనివారం మండల పరిధిలోని అమ్డాపూర్ చౌరస్తా సమీపంలోని ఓ ఫామ్ హౌస్‌లో వారు విశ్వకర్మ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సీఐ లక్ష్మారెడ్డి, సీనియర్ పాత్రికేయులు రవీందర్‌చారి, మండల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మండల అధ్యక్షుడు రాంపల్లి సంతోశ్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావాన్ని పెంచుకోవాలి

షాద్‌నగర్: ప్రతీ ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. శనివారం పట్టణ శివారులోని చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో చైర్మన్ నరేందర్, కౌన్సిలర్ మహేశ్వరి దంపతులు పాల్గొన్నారు. కౌన్సిలర్ లతాశ్రీ, శ్రీశైలంగౌడ్ దంపతుల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మన్నె నారాయణ, శ్రీశైలంగౌడ్, కుమార్‌గౌడ్, వసంతరావు, రఘుగౌడ్, తోకల దామోదర్‌రెడ్డి, కృష్ణాచారి, రమేశ్, మంచిరేవుల అశోక్, బచ్చన్న, సత్తయ్య, శ్రీనివాస్, మురళి, లక్ష్మయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడం అభినందనీయం

జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్రాంరెడ్డి

షాద్‌నగర్: విశ్రాంత ఉపాధ్యాయులు నిరుపేదల ఆకలి తీర్చేందుకు రూ.10కే భోజనం అందించడం అభినందనీయమని జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్రాంరెడ్డి అన్నారు. పట్టణంలోని విజయ్‌నగర్ కాలనీలో ఉపాధ్యాయ సేవా వారధి ఆధ్వర్యంలో రామలింగేశ్వర సహకార సంఘం, కల్పవృక్ష ఫౌండేషన్ సహకారంతో రూ.10కు భోజనం ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జెడ్పీటీసీ సభ్యుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. విశ్రాంత ఉపాధ్యాయులు నిరుపేదల సంక్షేమానికి కృషి చేయడం హర్షణీయమన్నారు. ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఆశంబాబు, బుచ్చయ్య, శ్రీశైలంగౌడ్, పాతూరి బ్రహ్మయ్య, క్రాంతి కుమార్, బాలప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, సురేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోం

బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి



షాద్‌నగర్: మాట్లాడుతున్న శ్రీవర్ధన్‌రెడ్డి



షాబాద్: సీఐ గురువయ్యగౌడ్‌కు ఫిర్యాదు

షాద్‌నగర్: అంబేడ్కర్ ముసుగులో కొందరు నాస్తికులమని చెప్పుకుంటూ విద్వేశాలు రెచ్చగొడితే చూస్తూ ఊరుకోమని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాస్తికులమంటూ హిందూ దేవుళ్లను దూషించడం సరికాదన్నారు. రాజకీయ లబ్ధికి హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసి విదేశీ సంస్కృతిని దేశంలోకి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మతాలను ద్వేషించలేదన్నారు. అయ్యప్ప జననంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేశ్‌పై పోలీసులు పీడీయాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేష్, అశోక్, వెంకటేశ్, మోహన్‌సింగ్, ప్రవీణ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మాలధారణ స్వాముల ఆందోళన

నందిగామ: అయ్యప్ప జననంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన భారత నాస్తిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేశ్‌ను కఠినంగా శిక్షించాలని కోరుతూ నందిగామలో శనివారం అయ్యప్ప మాలధారణ స్వాములు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పాత జాతీయ రహదారిపై ధర్నా చేపట్టి నరేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేపల్లి అశోక్, రవీందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, నర్సింహ, సీతారాం, శివకుమార్, కుమార్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పీడీయాక్టు నమోదు చేయాలి

షాబాద్: హిందూ దేవుళ్లను కించపరిచేలా మాట్లాడిన నరేశ్‌పై పీడీయాక్ట్ నమోదు చేయాలని గురుస్వాములు ఎల్.నర్సింహులు, సురేశ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి, భజరంగ్‌దళ్, హిందూ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముంబాయి-బెంగళూరు లింక్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. సీఐ గురువయ్యగౌడ్‌కు నరేశ్‌ను అరెస్టు చేయాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప, హనుమాన్ మాలధారణ స్వాములు, భజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.